## త్యాగానికి చిహ్నం బక్రీద్

**దువ్వూరు, మే 28, ప్రభాతవార్త:**

మొహమ్మద్ ప్రవక్త చూపిన మార్గం అవసరనీయం అని, త్యాగానికి చిహ్నం బక్రీద్ పండుగ అని ముస్లిం మత గురువు షేక్ పీర్ జాదా షాబీర్ హుస్సేన్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన దువ్వూరులోనూ, చుట్టు ప్రక్కల గ్రామాల్లోనూ ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువు మాట్లాడుతూ అల్లాహ్ చూపిన మార్గంలో నడవాలని, చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం ఖురాన్ గ్రంథం పటిష్టత, అనంతరం బక్రీద్ పండుగ విశిష్టతను వివరించారు. అలాగే మండలంలోని చల్లబసాయి పల్లె, గుడిపాడు, చింతకుంట, కానగూడూరు, ఎర్రబల్లె తదితర గ్రామాల్లో బక్రీద్ పండుగను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక పోలీస్ బందోబస్తును ఎస్ఐ ధనుంజయుడు ఏర్పాటుచేశారు.




# వైఎస్ఆర్ కడప వార్త



తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 29 మే 2026


### ఎన్టీఆర్ ఆశయాలు
## నేటి తరానికి స్ఫూర్తిదాయకం

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



2 లో

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



**రాజంపేట, మే 28 ప్రభాతవార్త**

రాజంపేట పట్టణంలో గురువారం ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలను నిర్వహించారు. రాజంపేట మండలంలోని ఈద్గా మైదానాలకు చేరుకున్న ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బ్రాహ్మణపల్లె వద్దనున్న పెద్ద ఈద్గాలో వేలాదిమంది ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ధార్మిక ప్రసంగంలో దైవప్రవక్త హజ్రత్ ఇబ్రహీం, హజ్రత్ ఇస్మాయిల్ ల త్యాగం, విశ్వాసం, మానవత్వానికి ప్రతీక అన్నారు.దైవాజ్ఞ పరీక్షలో భాగంగా తనకు అత్యంత ప్రియమైన కుమారుడిని త్యజించేదుకు వెనకాడని ఇబ్రహీం ప్రవక్త త్యాగనీరతికి నిదర్శనమని పేర్కొన్నారు. వారి త్యాగనిరతిని మన జీవితంలో ఆలవర్చుకోవాలని పేర్కొన్నారు. బ్రాహ్మణపల్లి ఈద్గా వద్ద రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిలు వెళ్ళి ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

బ్రాహ్మణపల్లి వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

# ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళు

రెండవ రోజు వర్చువల్ మహానాడులో కార్యకర్తల ఉత్సాహం.



**మైదుకూరు, మే 28, ప్రభాతవార్త:**

మైదుకూరు పట్టణ వనిపెంట రోడ్డు శ్రీనివాస కళ్యాణ మండపంలో నిర్వహించిన వర్చువల్ మహానాడులో రెండవ రోజు నియోజకవర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు 103 జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మహానాడు కార్యక్రమంలో పాల్గొని పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ఎన్టీఆర్ ఆశయ సాధనకు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పార్టీ సమావేశాలు నాయకుల ప్రసంగాలను ఎల్ఈడి స్క్రీన్ ల ప్రసారాలను శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ వీక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏ.పి రవీంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ ఆకుల.క్రిష్ణయ్య, ధనపాల జగన్, ఆర్.శ్రీనివాసులు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుధాకర్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీను, కోనా.సుబ్బారావు, భీమయ్య, ఉప్పుగుంటపల్లి.కిషోర్ యాదవ్, సిండికేట్ బ్యాంక్ సొసైటీ చైర్మన్ పాశం.మారుతి, మేకల.బాబు, ఎఫ్ఎం ఇస్మాయిల్, రామచంద్ర నాయుడు, శీర్ల. నాగమోహన్, చిగురుపాటి సుబ్బరాయుడు, పామిడి.నాగేంద్ర యాదవ్,తుపాకుల రమణ, భూమిరెడ్డి. రమణ, లక్ష్మీనారాయణ, మాదం.రమణ, ధనపాల రవి, సి.పుల్లయ్య, మైలారు. వెంకటేష్, రమేష్ నాయుడు పలువురితోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు 2వ పేజీలో

# చంద్రబాబు బ్రాండ్ తోనే రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ

- పార్టీకి ప్రాణం కార్యకర్త, కార్యకర్తకు అండగా టిడిపి
- టిడిపి అసెంబ్లి ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు
- మహానాడు సక్సెస్‌తో తెలుగుదేశం పార్టీలో జోష్

**రాజంపేట, మే 28 ప్రభాతవార్త**

ప్రజలకు సమర్థవంతమైన పాలన అందిస్తున్నాం. సంక్షేమ పథకాల అమలులో దేశానికి ఆదర్శంగా ఉన్నాం.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్ తో రాష్ట్రానికి పరిశ్రమలు వెల్లువలా వస్తున్నాయని ఇది రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి శుభసూచకమని రాజంపేట అసెంబ్లీ ఇన్ చామర్తి జగన్మోహన్రాజు అన్నారు. రెండో రోజు కూడా గురువారం రాజంపేట నియోజకవర్గం మహానాడుకు ఊహించని విధంగా జోష్ కనిపించడంతో గ్రాండ్ సక్సెస్ గా భావిస్తున్నట్లు జగన్ రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుకు పార్టీ నేతలతో కలిసి జగన్మోహన్ రాజు ఘన నివాళులు అర్పించారు.పార్టీకి ప్రాణం కార్యకర్త, కార్యకర్తకు అండగా టిడిపి ఉంటుందని పునరుద్ఘాటించారు. మహానాడును సూపర్ సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మన పార్టీ మన భవిష్యత్తు అంటూ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఆయన రెండో రోజు నందలూరు, ఒంటిమిట్ట , వీరబల్లె, సుండుపల్లె మండలాల్లో మహానాడు వేడుకలలో రెండవ రోజు ఆయన నియోజవర్గంలోని 10 క్లస్టర్లను పరిశీలించి, పార్టీ శ్రేణులను చైతన్యవంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో ఆత్మగౌరవానికి ప్రతీకగా తెలుగుదేశం పార్టీ నిలుస్తుందని,సామాన్య రైతు కుటుంబం నుంచి దేశ ఉన్నత స్థానానికి ఎదిగే సత్తా ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్తకే ఉందని పేర్కొన్నారు.అణగారిన వర్గాలకు అండగా,సామాన్య కార్యకర్తకు భరోసాగా, ప్రజలకు బాసటగా, అభివృద్ధికి చిరునామాగా,



మహానాడులో మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు



రెండో రోజు రాజంపేటకు తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు

సంక్షేమానికి సారధిగా తెలుగుదేశం పార్టీ పాలకులు నిలుస్తారని, అందుకే ఎక్కడికి వెళ్ళినా తెలుగుదేశం పార్టీ అంటే ఒక గౌరవం లభిస్తుందని హర్షద్వానాల మధ్య అన్నారు. తెలుగుదేశం పార్టీలో అన్న ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టడం కోసం పార్టీని స్థాపించారని, అదే స్ఫూర్తితో తెలుగువారు తల ఎత్తుకునేలా గతంలో హైదరాబాదులో సైబరాబాద్‌ను నిర్మించామని, నేడు దేవతల రాజధాని అమరావతిని ఆంధ్ర ప్రజల రాజధానిగా తీర్చిదిద్దబోతున్నామని,ఇది ప్రతి తెలుగుదేశం నాయకునికి, కార్యకర్తకు తల ఎత్తుకొని చెప్పుకునేలా చరిత్రలో నిలిచిపోనున్నదని అన్నారు.టిడిపి అంటే ఒక బ్రాండ్ అని విజన్ 2020 అయినా నేడు విజన్ 2040 అయినా రాష్ట్ర భవిష్యత్తు కోసం,యువత భవిష్యత్తు కోసం,మహిళలకు సముచిత స్థానం కల్పించడం కోసం మాత్రమే ముందు చూపుతో విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడు చేస్తున్న పాలనకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందన్నారు. దాచుకోవడం, దోచుకోవడం తప్ప ఏమీ తెలియనీ గొడ్డలి పార్టీకి తెలుగుదేశం పార్టీ గొప్పతనం తెలియదన్నారు.అందుకే నిజమైన తెలుగుదేశం కార్యకర్త ఎప్పటికీ ఇతర పార్టీలకు జై కొట్టరని ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. మహానాడులో 33 శాతం మహిళలకు సీట్ల రిజర్వేషన్లు తీసుకువచ్చి మహానాడులో మహిళా నాడుగా మార్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని ఆయన కొనియాడారు. రానున్న ప్రతి ఎన్నికల్లో పసుపు జెండా రెపరెపలాడుతుందని,ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తెలుగుదేశం జెండా దిమ్మను కూడా కదల్చలేరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,పార్లమెంట్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, సొసైటీ చైర్మన్లు, రాష్ట్ర డైరెక్టర్లు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, గ్రామ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జిలు,క్లస్టర్ ఇంచార్జిలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

: ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**బద్వేలు, మే 28 ప్రభాతవార్త**

తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత, స్వర్గీయ ఎన్టీ రామారావు అని, చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి రితేష్ రెడ్డి లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ జయంతినీ పురస్కరించుకుని గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువాడి సత్తాను ఢిల్లీలో చాటిన మహా వ్యక్తి ఎన్టీఆర్ అని, ఆయన ఆశయ సాధన వలనే తెలుగుదేశం పార్టీ ప్రారంభమైందని, ఆలాంటి గొప్ప వ్యక్తి ఆశయాలకు అనుగుణంగా అనంతరం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు . ప్రజాసేవే ధ్యేయంగా రాజకీయాల్లో ప్రత్యేక ముద్ర వేసిన నాయకుడిగా ఆయనను గుర్తు చేసుకున్నారు.ఎన్టీఆర్ ఒక వ్యక్తి మాత్రమే కాకుండా కరుణజన్ముడని కొనియాడారు. సినీ నటుడిగా, రాజకీయ నాయకుడిగా తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అనంతరం కేక్ కట్ చేసి మహానాడు కార్యక్రమాన్ని వ్యక్తిగతంగా ఇంట్లోనే నిర్వహించారు. ఎన్టీఆర్ ఆశయాలను స్మరించుకుంటూ పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు వెంగళరెడ్డి, రాగిమాను ప్రతాప్ కుమార్, నిమ్మకాయల గోపాలరెడ్డి, బిగ్‌బాస్, నరసింహనాయుడు, మణ్యం రామిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ప్రతిపక్ష నేతలపై రాచమల్లు దాడులు చేయలేదన్న
# రాచమల్లు వ్యాఖ్యలు హాస్యాస్పదం

టిడిపి మాజీ ఇంచార్జ్ డాక్టర్ జి వీర ప్రవీణ్ కుమార్ రెడ్డి

**ప్రొద్దుటూరు మే 28 ప్రభాతవార్త**

గత వైసిపి పాలనలో ప్రొద్దుటూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అప్పటి ప్రతిపక్ష నేతలపై దాడులు అక్రమ కేసులు పెట్టలేదన్న వ్యాఖ్యలు హాస్యాస్పదమని టిడిపి మాజీ ఇంచార్జ్ జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గురువారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని ఆయన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రజల చేత రాజకీయంగా తిరస్కరించబడిన నాయకుడు రాచమల్లు అని వ్యాఖ్యానించిన ఆయన, తనపై చేస్తున్న ఆరోపణలు అసత్యాలు, రాజకీయ దుష్ప్రచారమని మండిపడ్డారు. రాచమల్లు తనపై నిరాధార ఆరోపణలు చేసి గ్లోబల్ స్థాయిలో ప్రచారం చేస్తున్నారని ఆరోపించిన జీవి ప్రవీణ్, టిడిపి నాయకులపై కేసులు పెట్టలేదని చెప్పే రాచమల్లు, శాంతిభద్రతల విషయంలో జరిగిన ఘటనలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. గతంలో తన ఇంటిపై జరిగిన రాళ్ల దాడి, కౌన్సిల్ హాల్‌లో ఇర్ఫాన్ బాషాపై జరిగిన దాడి ఘటనలను ఆయన ప్రస్తావించారు. తనకు, నంద్యాల కొండారెడ్డికి అసాంఘిక కార్యకలాపాలతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసిన ఆయన, ఇసుక, జూదం, మద్యం వంటి ఆరోపణలు పూర్తిగా తప్పుడు ఆరోపణలని తెలిపారు. ఎక్కడైనా అక్రమాలు జరిగితే తాను స్వయంగా ఫిర్యాదు చేస్తానని అన్నారు. అలాగే జార్జి క్లబ్‌పై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ, అక్కడ ఎలాంటి జూదం జరగడం లేదని, దీనిపై తాను గతంలో ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు గుర్తు చేశారు. తన ఇంటిపై గతంలో దాడి ప్రయత్నం జరిగిన విషయాన్ని ప్రస్తావించిన జీవి ప్రవీణ్, తాజాగా కూడా దాడికి ప్రయత్నాలు జరిగినా పోలీసులు సమయానికి స్పందించి అడ్డుకున్నారని తెలిపారు. తన వద్ద కూడా ప్రతిస్పందించే సామర్థ్యం ఉందని, కానీ సంస్కారం కారణంగా అలాంటి చర్యలకు నేను దూరంగా ఉన్నానని వ్యాఖ్యానించారు. ఎస్ఎస్ మాల్ నిర్మాణంపై తీవ్ర ఆరోపణలు చేసిన ఆయన, మాల్ అసంపూర్తిగా



ఉందని, ఫైర్ సేఫ్టీ నిబంధనలు అమలు కాలేదని, స్ప్రింక్లర్లు పని చేయని పరిస్థితి ఉందని చెప్పారు. 2020 డిసెంబర్ 31న రాచమల్లు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కండిషనల్ ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇచ్చారని, కానీ నిబంధనలు పాటించలేదని ఆరోపించారు. అలాగే ఎస్ఎస్ మాల్‌కు సంబంధించి సినిమా హాల్లకు అనుమతులు రావాల్సిన స్థితి లేదని వ్యాఖ్యానించారు. టౌన్ బ్యాంక్ ఆర్థిక పరిస్థితిపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ, డిపాజిటర్ల కోసం బ్యాంక్ సీఈవో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్ మాల్ ఇన్వెస్టర్లు, డిపాజిటర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. టౌన్ బ్యాంక్ మరియు ఎస్ఎస్ మాల్ ఆర్థికంగా ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరించారు. రాజకీయంగా తప్పుడు మార్గంలో ఎదగడం తన లక్ష్యం కాదని స్పష్టం చేసిన జీవి ప్రవీణ్, ప్రొద్దుటూరును ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి తాను పూర్తిగా సహకరిస్తానని తెలిపారు. అలాగే వివిధ కాంట్రాక్ట్ వ్యవహారాలు, వ్యక్తిగత ఆరోపణలను ఖండిస్తూ తనకు వాటితో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. మొత్తం మీద రాచమల్లు చేస్తున్న ఆరోపణలు రాజకీయ ఉద్దేశ్యంతో కూడినవేనని, వాటిని ప్రజలు గమనించాలని పేర్కొన్నారు.

### తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన
# మహానేత ఎన్టీఆర్

ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, మే 28, ప్రభాతవార్త**

తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు రెండవ రోజు కూడా నియోజకవర్గంలో ఉత్సాహభరితంగా కొనసాగాయి. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని 11 క్లస్టర్లలో చేపట్టిన ఈ వేడుకల్లో పార్టీ శ్రేణులు భారీగా పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు. ఉదయం నుంచి పార్టీ కార్యాలయాలు, క్లస్టర్ కేంద్రాలు పసుపు జెండాలతో కళకళలాడాయి. నాయకులు కేక్ కట్ చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, టీడీపీ నాయకులు నంద్యాల కొండారెడ్డి, రాష్ట్ర నాయకులు సిఎం సురేష్ నాయుడు, మహానాడు కన్వీనర్ భావన, యువ నాయకులు అమల్ రెడ్డి, కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, వంగనూరు మురళీధర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో నాయకులు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. రాజకీయాల్లో సాధారణ ప్రజలకు ప్రాధాన్యం కల్పించి పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని అనేక పథకాలు అమలు చేశారని గుర్తుచేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం రాష్ట్ర రాజకీయ చరిత్రలో కీలక మలుపు అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల అంకితభావం వల్లే పార్టీ బలంగా నిలుస్తోందన్నారు. మహానాడు కార్యక్రమాలు పార్టీకి కొత్త ఉత్సాహాన్ని తీసుకు వస్తున్నాయని, యువత పెద్ద ఎత్తున ముందుకు రావడం శుభపరిణామమన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో పాల్గొన్న కార్యకర్తలు ఎన్టీఆర్ నినాదాలతో సందడి చేశారు. మొత్తం మీద 4వ పేజీలో

### 2వ క్లస్టర్‌లో ఘనంగా
# వర్చువల్ మహానాడు వేడుకలు



**ప్రొద్దుటూరు మే 28 ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు పట్టణంలో క్లస్టర్ లో తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు క్లస్టర్ ఇంచార్జ్ మా డెం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీ ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. అలాంటి పార్టీలో స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి నేతృత్వంలో పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందని వారు చేస్తున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు దొరసాని పల్లె అరవ మునివర చౌటపల్లి లక్ష్మిరెడ్డి మరియు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ముగిసిన టీడీపీ మహానాడు వేడుకలు

**పులివెందుల, మే 28 , ప్రభాతవార్త :**

నియోజకవర్గంలోనీ మండల కేంద్రంలోని వేములలో బుధవారం ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు గురువారం సాయంత్రం ఘనంగా ముగిశాయి. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహంగా వేడుకలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పార్థసారధి రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు లతా రెడ్డి, అజ్జుగుట్ట రఘునాథ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బ్రహ్మయ్య, క్లస్టర్ ఇంచార్జ్ భాస్కర్ రెడ్డి, క్లస్టర్ కోకన్వీనర్ కూనపురి శివరాం, పెర్నపాడు చిన్న అంకిరెడ్డి రెడ్డి తదితరులు హాజరయ్యారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వర్గీయ నందమూరి తారకరామారావు 103వ జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే పార్టీకి వెన్నెముకలాంటివారని కొనియాడారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను నాయకత్వం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చిన ఆయన, ఎన్టీఆర్ ఆశయాలతో తెలుగుదేశం పార్టీ ప్రజాసేవలో ముందంజలో కొనసాగుతోందని తెలిపారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల నుంచి మాజీ సర్పంచులు, చైర్మన్లు, సొసైటీ చైర్మన్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న దృశ్యం

# బద్వేల్‌లో మహానాడు విజయవంతం : డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేల్ అర్బన్ మే 28: ప్రభాతవార్త :**

బద్వేల్ పట్టణంలో గత రెండు రోజులుగా నిర్వహించిన 12 కష్టాల్లో మహానాడుఖి కార్యక్రమం అపూర్వ ప్రజాదరణతో అత్యంత విజయవంతమైందని కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, మహానాడు పరిశిలకులు తుగ్గలి నాగేంద్ర అన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అహర్నిశలు శ్రమించిన తెలుగుదేశం పార్టీ నాయకులకు, అశేష సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. బద్వేల్ మహానాడు ఇన్‌చార్జిగా సూర్యనారాయణ రెడ్డిని ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, రాయలసీమ కోఆర్డినేటర్ శ్రీనివాసులురెడ్డి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు బద్వేల్ మహానాడు పరిశీలకులు తుగ్గలి నాగేంద్రకు 4వ పేజీలో



# సిద్ధవటంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

### పాల్గొన్న ఇంచార్జి చమ్మర్తి జగన్మోహన్ రాజు

**సిద్ధవటం మే 28 ప్రభాతవార్త**

సిద్ధవటం శివారులోని ఉషా గార్డెన్ ఫంక్షన్ హాలులో గురువారం పర్చువల్ మినీ మహానాడు 2వ రోజున ఆయన పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించదగ్గ మహా మనిషి కోట్లాది మంది గుండెల్లో దైవమై కొలువైన మహానటుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి అన్ని సామాజిక వర్గాల ప్రజలకు న్యాయం చేసిన ఏకైక వ్యక్తి జన బాంధవుడు ఎన్టీఆర్ అని ఆయన స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు, అమలు చేశారన్నారు. అరాచక పాలన తరిమికొట్టి రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఏర్పడి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ప్రతి ఒక్కటి అమలు చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో టీడీపీ కార్యకర్తలపై దౌర్జన్యాలు, తప్పుడు కేసులు పెట్టారన్నారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు కృషి చేయాలన్నారు. మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి టీడీపీ కార్యకర్తకు కృతజ్ఞతలు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు రాజశేఖర్,యాదవ్ క్లస్టర్ ఇంచార్జ్ రాజా నాయుడు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి మోహన్ రెడ్డి, సింగిల్విండో అధ్యక్షులు దశరథ నాయుడు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగమునిరెడ్డి, మండల బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర వాణిజ్య విభాగపు అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్ర, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంజీవ రాయుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు చలమయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు, బాలిరెడ్డి, సాంబశివారెడ్డి, టీడీపీ మండల మాజీ కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, రాజంపేట నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు చెంచయ్య నాయుడు, మాజీ సర్పంచులు భవనాసి ఓబులయ్య వెలుగుపల్లి సుబ్బారెడ్డి లింగంపల్లి వెంకటేశ్వర్లు రైతు విభాగపు కార్యదర్శి మల్లు వెంకట సుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, సీనియర్ బిసి నాయకుడు పుత్తబాబు మార్కెట్ కమిటీ వైస్ ప్రతినిధి పార్ల రాంప్రసాద్ ఈశ్వరయ్య నాయుడు పల్లె సుబ్బరాయుడు యువ నాయకులు అట్టిశెట్టి మనీ అయ్యప్ప నాయుడు, నాగభూషణం, నాయుడు సామ శ్రీనివాసులు, మహిళలు, మాజీ సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మండలంలోని టీడీపీ కార్యకర్తలు హాజరయ్యారు.



## వరకట్న వేధింపుల కేసు నమోదు

**ముద్దనూరు, మే 28 ప్రభాతవార్త :**

మండలం చెన్నారెడ్డి పల్లె గ్రామంలో జరిగిన వరకట్న వేధింపుల ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపారు. పోలీసుల వివరాల మేరకు, ముద్దనూరు పట్టణానికి జగనన్న కాలనీకి చెందిన సింగి స్వప్న (22), భర్త పైళ్ల రామ్మోహన్‌పై ఫిర్యాదు చేసింది. బుధవారం నాడు సాయంత్రం 6 గంటల సమయంలో భర్త పైళ్ల రామ్మోహన్‌తో పాటు అత్త ఒబులమ్మ కలిసి అదనపు కట్నంగా రూ.10 లక్షలు తీసుకురావాలని ఒత్తిడి చేస్తూ మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేసినట్లు ఫిర్యాదులో పేర్కొంది. అదేవిధంగా తనను చేతులతో, కాళ్లతో కొట్టినట్లు కూడా బాధితురాలు ఆరోపించింది. ఈ మేరకు బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా గురువారం నాడు మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మసీదుల వద్ద పటిష్ట బందోబస్తు

**పెండ్లిమర్రి, మే 28, ప్రభాతవార్త:**



మండలంలోని వెల్లటూరు గ్రామంలో గురువారం బక్రీద్ పర్వదినం సందర్భంగా పెండ్లిమర్రి సీఐ చల్లని దొర పటిష్టబందోబస్తు నిర్వహించారు. ఈద్గాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### తెలుగు దేశం పార్టీకి ఆద్యుడు

# మహానేత ఎన్టీఆర్ : చామర్తి



**నందలూరు, మే 28 ప్రభాతవార్త :**

నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మహానాడు రెండో రోజు కార్యక్రమం నందలూరు మండలంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత అన్న ఎన్టీఆర్ గారి ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పేద ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగు దేశం పార్టీ స్థాపన ద్వారా సామాన్య ప్రజలకు రాజకీయాల్లో గుర్తింపు తీసుకొచ్చిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని తెలిపారు. మహానాడు కార్యక్రమాలు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## రేపు వై.జి.ఆర్. ట్రస్ట్ మూడవ వార్షిక నగదు బహుమతి పంపిణీ కార్యక్రమం

**పులివెందుల మే 28 ప్రభాతవార్త :**

నియోజకవర్గంలోనీ సింహాద్రిపురంమండలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యమే వై.జి.ఆర్. ట్రస్ట్ ఆశయమని ఆ ట్రస్ట్ చైర్మన్, నంద్యాల పల్లె గ్రామానికి చెందిన ఎర్ర నాగు శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈనెల 30వ తారీఖున మూడవ వార్షిక నగదు బహుమతి పంపిణీ కార్యక్రమాన్ని సింహాద్రిపురం జడ్పీ హైస్కూల్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని 8 ప్రభుత్వ జడ్పీ హైస్కూల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఈ కార్యక్రమంలో సత్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం మొదటి స్థానం పొందిన విద్యార్థికి రూ. 4,000, రెండవ స్థానానికి రూ. 3,000, మూడవ స్థానానికి రూ.2,000 నగదు బహుమతిగా అందజేసి వారిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. విద్యాభిమానులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అందరినీ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కృషిని గుర్తించి వారిని ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని, అందుకే మా ట్రస్ట్ మూడు సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆయన పేర్కొన్నారు. విద్యే వెలుగు ట్రస్ట్ సేవే మా సంకల్పం అని ఆయన పేర్కొన్నారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్

### కడప జిల్లా డీసీసీబీ చైర్మన్ మాంచూరు సూర్యనారాయణ రెడ్డి...

### బద్వేల్‌లో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు









**బద్వేల్ అర్బన్, మే 28 (ప్రభాతవార్త):**

తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని, తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన యుగపురుషుడు నందమూరి తారక రామారావు అని కడప జిల్లా డీసీసీబీ చైర్మన్, మహానాడు ఇన్‌చార్జ్ మాంచూరు సూర్యనారాయణ రెడ్డి, మహానాడు పరిశీలకులు తుగ్గల నాగేంద్ర కొనియాడారు. గురువారం బద్వేల్ పట్టణంలో మాజీ ముఖ్య మంత్రి శ్రీ నందమూరి తారక రామారావు గారి 103వ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మొదట పట్టణంలోని ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడ నుంచి 'రాఘవేంద్ర మహానాడు' వరకు భారీ ర్యాలీగా బయలుదేరారు. ఎన్టీఆర్ అమరహే అంటూ కార్యకర్తల నినాదాలతో ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. మహానాడు ప్రాంగణానికి చేరుకున్న తర్వాత ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన మహానాడు కార్యక్రమ విశేషాలను, డిజిటల్ ప్రదర్శనలను వారు ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ మాంచూరు సూర్యనారాయణ రెడ్డి, మహానాడు పరిశీలకులు తుగ్గల నాగేంద్ర మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు సినీ రంగంలోనే కాకుండా, రాజకీయాల్లోనూ అపూర్వమైన విప్లవాత్మక మార్పులు తెచ్చారని గుర్తుచేశారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రూ.2లకే కిలో బియ్యం, పరిపాలనా వికేంద్రీకరణ కోసం మండల వ్యవస్థ ఏర్పాటు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలు, ప్రజాసేవా దృక్పథం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రెండవ రోజు కూడా మహానాడులో బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో విశేష సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి భారీ స్థాయిలో పార్టీ నాయకులు కార్యకర్తలు రావడంతో వారికి ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనాలలో ఎక్కడ ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు అనేక కౌంటర్ల ద్వారా వారికి భోజన సదుపాయం కల్పించడంతో పలువురు ప్రజలు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మహానాడు కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేస్తున్నారు, అలాగే బద్వేల్ నియోజకవర్గంలో జరిగిన 12 క్లస్టర్ల పరిధిలో మహానాడు డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూర్ సూర్యనారాయణ రెడ్డి, మహానాడు పరిశీలకులు తుగ్గల నాగేంద్ర పరిశీలించారు, సంతృప్తి వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, పివిఎన్ ప్రసాద్, ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ జహంగీర్ భాష, కొంకుల రాంబాబు, రామకృష్ణ, రవి,మాచుపల్లి కృష్ణారెడ్డి, లక్ష్మీదేవి, లకిడి విజయభాస్కర్, రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, నరసింహా రెడ్డి, పంగా శ్రీకాంత్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, ఎస్ ఎల్ వి ఎం పాఠశాల కరస్పాటి శంకర్ రెడ్డి, కొలవలి వేణుగోపాల్, పల్లె రమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, వడ్లపూడి నాగభూషణం, బెస్తమల్ల శివ, చెవుల కృష్ణమూర్తి, చిన్న, మురళి, నరసా రెడ్డి, అశోక్ రాజు, పబ్బతి శివరామ్, నరసయ్య, మరియు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధే చంద్రబాబు ధ్యేయం



**దువ్వూరు, మే 28, ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధికి సాధ్యమవుతుందని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కారపురెడ్డి సంజీవరెడ్డిలు అన్నారు. మండల కేంద్రమైన దువ్వూరులో మహానాడు కార్యక్రమంలో భాగంగా 2వ రోజు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. దువ్వూరు మాసన పల్లె గ్రామాల్లో జరిగిన ఈ రెండు కార్యక్రమాల్లో వీరు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, పింఛన్ల పెంపు తదితర కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ప్రతీ కార్యకర్త ఆయనకు అండగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణంపల్లె మాజీ సర్పంచ్ రమణయ్య, శ్రీనివాసులు, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నంపల్లిలో వైభవంగా ముగిసిన మహానాడు వేడుకలు

**బద్వేల్ అర్బన్, మే 28 (ప్రభాతవార్త):**





చెన్నంపల్లిలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మహానాడు వేడుకలు అత్యంత విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్, పార్టీ అబ్జర్వర్ తుగ్గలి నాగేంద్ర ముఖ్య అతిథిగా విచ్చేసి సందర్శించారు. చెన్నంపల్లి క్లస్టర్ కాంట్రాక్టర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జీ.వీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఈ మహానాడు వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమ ప్రారంభానికి ముందస్తుగా నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అత్యంత వైభవంగా ప్రారంభించారు. అనంతరం తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు జీ.వీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం, పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి చెన్నంపల్లె, బోవిల్లవారిపల్లె, పంగావాండ్లపల్లె, తొట్టిగారిపల్లె, గుంతపల్లి, చెమదూరు, మరియు భాకరాపేట గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు విశేష సంఖ్యలో తరలివచ్చారు. మహానాడు వేడుకలకు తరలివచ్చిన టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విచ్చేసిన ప్రతి ఒక్కరికీ అల్పాహారంతో పాటు, రుచికరమైన భోజన సౌకర్యాన్ని ఒక ప్రత్యేక ప్రణాళిక (క్యాలెండర్) ప్రకారం, ఎలాంటి ఆటంకాలు లేకుండా క్రమశిక్షణతో వడ్డించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ విజయవంతమైన కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు, యువకులు మరియు ప్రజలు పాల్గొని మహానాడును జయప్రదం చేశారు.

## ఘనంగా మహానాడు కార్యక్రమం

**కలసపాడు, మే 28 ప్రభాతవార్త:**

మహానాడు కార్యక్రమాన్ని కలసపాడు మండలంలో నాయకులందరూ సమిష్టిగా ఘనంగా నిర్వహించారని డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. మహానాడు జరుగుతున్న క్లస్టర్ల పర్యటనలో భాగంగా కలసపాడు క్లస్టర్లో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. పార్టీ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన స్థానిక నాయకులు దుగ్గిరెడ్డి, బాలిరెడ్డి, ప్రహల్లాద రెడ్డి, నాగేశ్వర రెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు. కలసపాడు మండలంలో కొన్ని సమస్యలు ఉన్నాయని ఈ సందర్భంగా నాయకులు సూర్య నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఉన్నతాధికారులతో మాట్లాడి కచ్చితంగా ఆ సమస్యలన్నీటికి త్వరలోనే పరిష్కారం చూపిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా మండలంలో ఉన్న సీనియర్ టిడిపి కార్యకర్తలను సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా సన్మానించారు.



## మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా



**కాశినాయన మే 28 ప్రభాతవార్త:**

కాశీనాయన మండలాన్ని తెలుగుదేశం పార్టీ కర్నాటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని కడప డిసిసి మహానాడు నియోజకవర్గ ఇన్చార్జి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. మహానాడు రెండో రోజులో భాగంగా ఆయన కాశినాయన మండలానికి వచ్చారు ఆయనను బాణాసంచాలతో ర్యాలీ నిర్వహించి మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుండి నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తండోప తండోలుగా వచ్చి ఒక పెద్ద పండుగ వాతావరణం నెలకొల్పారు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం జిల్లా మన నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు గారి పరిపాలన వెంట నడుచుకొని మనం కూడా ప్రభుత్వానికి సహకరించి అభివృద్ధి చేసుకోవాలన్నారు మన నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే ఒక చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి తప్ప లేదా నారా లోకేష్ ఆధ్వర్యంలో మా తాలుకాను అన్ని విధాలుగా!! అభివృద్ధి చేసుకుందామన్నారు వెంకట్ రెడ్డి తండ్రి శివారెడ్డి ఈ మండలాన్ని ఎంత అభివృద్ధి చేశారో మీకు అందరికీ తెలుసు అని అదే విధంగా వెంకట్ రెడ్డి కూడా మండ్నల అభివృద్ధి చేయడంలో ముందు ఉంటాడని ఆయనకు నా మద్దతు పార్టీ తరఫున ఎల్లవేళలా ఉంటుందని అన్నారు ఇక్కడ ఇంత పెద్ద ఎత్తున ఒక పెద్ద పండుగ వాతావరణం లో మహానాడు జరిగింది ఇది నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈయన వెంట ఓబులాపురం రాజశేఖర్ పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం

**కలికిరి, మే 28, ప్రభాతవార్త:**

మండలంలోని పల్లవోలు పంచాయతీలో గత 2 రోజులుగా నిర్వహించిన వర్చువల్ మహానాడు కార్యక్రమంలో తెదేపా మైనార్టీ నాయకులు జియావుద్దీన్, చీకటిపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డిలు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలు, నాయకులకు మంచినీటి వసతి, భోజన సౌకర్యం కల్పించారు. దీంతో కార్యక్రమం విజయవంతం అయ్యింది. ఈ కార్యక్రమంలో ఎస్.మహబూబ్ బాషా, మనోహర్, వెంకటరమణ, ఖాసీం, గయాజ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ ను జరుపుకొన్న ముస్లిం సోదరులు..

**సుండుపల్లె, మే 28, ప్రభాతవార్త :**

దానగుణాలకు, త్యాగస్ఫూర్తికి ప్రతీకగా నిలిచే పవిత్ర బక్రీద్ పండుగను మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే ముస్లిం కుటుంబాలు పండుగ ఏర్పాట్లలో నిమగ్నమై, కొత్త దుస్తులు ధరించి గ్రామాల సమీపంలోని ఈద్గాల వద్దకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈద్గాల ప్రాంగణాలు భక్తులతో కిక్కిరిసిపోగా, ప్రత్యేక నమాజ్‌లతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ప్రత్యేక ప్రార్థనల అనంతరం మసీదు మత పెద్దలు బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. బక్రీద్ పండుగ కేవలం ఒక మతపరమైన వేడుక మాత్రమే కాకుండా, మానవత్వాన్ని చాటిచెప్పే మహత్తర పండుగ అని పేర్కొన్నారు. దానం, త్యాగం, సేవా భావం, సోదరభావం వంటి గొప్ప సుగుణాలను ప్రజల్లో పెంపొందించడమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. సమాజంలో ఉన్న పేదలు, అనాథలు, అవసరమైన వారికి సహాయం చేయడం ద్వారా నిజమైన భక్తి చాటవచ్చని మత పెద్దలు ఉపదేశించారు.అల్లాహ్ ఆజ్ఞ కోసం తన కుమారుడిని సైతం త్యాగం చేయడానికి సిద్ధమైన హజరత్ ఇబ్రహీం త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకుంటారని వివరించారు. మానవాళి శ్రేయస్సు కోసం ప్రవక్త మహమ్మద్ బోధించిన మార్గంలో నడవాలని, ప్రేమ, శాంతి, సహనం, పరస్పర గౌరవం ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని సూచించారు.పండుగ సందర్భంగా ముస్లిం కుటుంబాలు తమ ఇళ్లలో ప్రత్యేక వంటకాలు సిద్ధం చేసి బంధుమిత్రులకు ఆతిథ్యం ఇచ్చారు. చిన్నారులు కొత్త దుస్తుల్లో సందడి చేయగా యువకులు, పెద్దలు పరస్పరం ఆలింగనం చేసుకుని "ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈద్గాల వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేపట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించారు. మండలంలోని పలు గ్రామాల్లో హిందూ, ముస్లిం సోదరులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఈ వేడుకలు సుండుపల్లి మండలంలో ఆనందోత్సాహాల నడుమ కొనసాగాయి.



# వైభవంగా ముగిసిన వర్చువల్ మహానాడు..

**సుండుపల్లి, మే 28, ప్రభాతవార్త :**





మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నిర్వహించిన డిజిటల్ మహానాడు కార్యక్రమం ఎంతో గ్రాండ్‌గా, పండుగ వాతావరణంలో జరిగింది. పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మాలేపాటి శివరామ్ నాయుడు మాట్లాడుతూ వేదికపై ఉన్న పెద్దలకు, మండల ఇన్‌ఛార్జ్ చప్పిడి రమేష్ నాయుడు క్లస్టర్9 ఇన్‌ఛార్జ్ మరియు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. తెలుగువారికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన మహానేత ఎన్టీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా ఈ డిజిటల్ మహానాడు జరగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన పసుపు జెండా కేవలం రాజకీయాల కోసం కాదు, పేద ప్రజల సంక్షేమం కోసం ఏర్పడిందని గుర్తుచేశారు. రూ.2 కే కిలో బియ్యం, పేదలకు ఇళ్ల పంపిణీ వంటి సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్ కి దేశ అత్యున్నత పురస్కారం "భారతరత్న" ఇవ్వాలని గట్టిగా డిమాండ్ చేశారు.ఎన్టీఆర్ చూపిన మార్గంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. అలాగే జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు నాయకత్వం పార్టీకి మరింత బలాన్నిస్తోందన్నారు..ప్రజలు ఇంటి వద్ద నుంచే స్క్రీన్లపై డిజిటల్ మహానాడు వీక్షించగలుగుతున్నారంటే అది లోకేష్ బాబు ఆలోచన ఫలితమేనని ప్రశంసించారు. రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఎల్లప్పుడూ ప్రజల్లోనే ఉంటూ కష్టపడుతున్న నాయకుడని అన్నారు. సుండుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళల కోసం ప్రత్యేక ప్రసూతి సేవలు అందుబాటులోకి తీసుకురావడం, నిపుణులైన వైద్యులను నియమించడంలో జగన్మోహన్ రాజు కృషి ఎంతో ఉందని గుర్తుచేశారు. కార్యకర్తలను కుటుంబ సభ్యుల్లా చూసుకునే నాయకుడు జగన్మోహన్ రాజు నని కొనియాడారు. అలాగే సుండుపల్లిలో పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళ్తున్న మండల ఇన్‌ఛార్జ్ చప్పిడి రమేష్ నాయుడు క్లస్టర్9 ఇన్‌ఛార్జ్ మాలేపాటి శివరామ్ నాయుడు అభినందించారు.

## వేములలో కూలిపోయిన అరటి పంటలను పరిశీలించిన ఎంపీ

**పులివెందుల, మే 28, ప్రభాతవార్త :**

వైఎస్సార్ జిల్లా పులివెందుల నియోజకవర్గంలోని వేముల మండలంలో ఇటీవల ఈదురుగాలుల కారణంగా నేలకొరిగిన అరటి పంటలను కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పరిశీలించారు. గత రెండు రోజులుగా వీస్తున్న బలమైన గాలులకు వేలాది ఎకరాల్లో అరటి తోటలు దెబ్బతిని రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టిన పంట పూర్తిగా నేలపాలైందని పేర్కొన్నారు.పంట నష్టం పై హార్టికల్చర్ అధికారి రాఘవేంద్ర రెడ్డి తో మాట్లాడి రైతులకు నష్టం లేకుండా నివేదికలు పంపాలని సూచించారు.అనంతరం మీడియా తో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పంట రుణాలు తీసుకునే సమయంలోనే పంట బీమా ప్రీమియం కూడా చెల్లిస్తున్నారని గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల తరఫున ప్రభుత్వం బీమా ప్రీమియం చెల్లించేదని, అయితే 2025 నుంచి రైతులే ఆ భారం మోయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. అరటి పంట 'వెదర్ బేస్డ్ క్రాప్ ఇన్సూరెన్స్ స్కీం' కింద వస్తుందని, అందుకోసం మండలాల్లో ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు చేశారని తెలిపారు. గాలివేగం గంటకు 50 కిలోమీటర్లకు పైగా నమోదైతేనే పంట బీమా వర్తించే నిబంధన ఉందన్నారు. అయితే వేముల మండలంలో గాలివేగాన్ని నమోదు చేసే పరికరాలే పనిచేయడం లేదని ఆరోపించారు. ఇందులో రైతుల తప్పు ఏముంది..? అధికారులు, ప్రభుత్వం నిరక్ష్యం వల్ల రైతులు నష్టపోతున్నారు" అని అవినాష్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రతి రైతుకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు పూర్తి స్థాయిలో పంటల బీమా చెల్లించాలని డిమాండ్ చేశారు. పంటలతో పాటు డ్రిప్ వ్యవస్థలు, ఇతర వ్యవసాయ పరికరాలు కూడా దెబ్బతింటున్నాయని, అందుకే ఇన్‌పుట్ సబ్సిడీ మొత్తాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. గత ఏడాది మార్చిలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లింగాల మండలంలో కూలిపోయిన అరటి తోటలను పరిశీలించిన సమయంలో కూడా వెదర్ స్టేషన్లు పనిచేయలేదని గుర్తుచేశారు. అయినప్పటికీ గత 14 నెలలుగా రైతుల వద్ద బీమా ప్రీమియం వసూలు చేయడం దారుణమన్నారు. రైతుల పట్ల ప్రభుత్వం మానవత్వంతో వ్యవహరించి, నష్టపోయిన ప్రతి రైతుకు తక్షణ సహాయం అందించాలని ఎంపీ కోరారు.



# ఎన్నిక ఏదైనా గెలుపు మనదే : జగన్ మోహన్ రాజు




**ఒంటిమిట్ట మే 28 ప్రభాతవార్త**

ఎన్నిక ఏదైనా కచ్చితంగా తెలుగుదేశం పార్టీ దేనని గురువారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట హరిత హోటల్ లో ఏర్పాటుచేసిన వర్చువల్ మహానాడు కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి. జగన్మోహన్ రాజు హాజరై అన్నారు. మహానాడు కార్యక్రమానికి జగన్మోహన్ రాజు హాజరవడంతో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయనకు ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన సమావేశంలో ప్రసంగిస్తూ ఎన్నికలు ఏవైనాప్పటికీ కచ్చితంగా తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఇందు నిమిత్తమై మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఏకతాటిపై నిలబడి పార్టీని బలోపేతం చేసి ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు తెలియజేసి పార్టీని బలోపేతం చేయాలని వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ విజయ డంకా మోగించాలన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ప్రజల ఆశీస్సులతో వచ్చే ఎన్నికల్లో ఏవైనా సరే అత్యధిక మెజార్టీతో గెలుస్తామన్నారు. మండలంలోని పేదలకు చెందిన భూములను ఆధార పూర్వకంగా ఉంటే వారికే చెందేలా కార్యాచరణ అమలు చేస్తామన్నారు. ఒంటిమిట్ట ప్రాంతంలో త్రాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం అయ్యేందుకు శ్రీరామ ఎత్తిపోతల పథకం కింద 12 కోట్ల రూపాయలు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఒంటిమిట్ట చెరువులో జాంబవంతుని విగ్రహం నిర్మాణానికి స్థాపనకు 7 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఒంటిమిట్ట అభివృద్ధిని మరింతగా వేగవంతం చేయడానికి ఒంటిమిట్ట డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేస్తామని ఆయన ఒంటిమిట్ట ప్రజలకు హామీ ఇచ్చారు. ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం అభివృద్ధితోనే ఒంటిమిట్ట అభివృద్ధి ముడిపడి ఉందని గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.ఒంటిమిట్ట చెరువును ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేసి పర్యాటకులకు ఒంటిమిట్ట ప్రజలకు గొప్ప విహార కేంద్రంగా అందిస్తామన్నారు. ప్రాంత యువతకు ఉపాధి కల్పించేందుకు టెక్స్టైల్స్ పార్కుతోపాటు ప్రత్యేక ఆర్థిక మండలులు ఏర్పాటు చేస్తామన్నారు.10 కోట్ల నిధులతో ఒంటిమిట్ట మండలంలో సీసీ రోడ్ల పనులు పూర్తి చేశామని తెలిపారు. ఒంటిమిట్ట మండల అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతోనే సాధ్యమవుతుందన్నారు. తెలుగుదేశం పార్టీతో ఒంటిమిట్ట మండల అభివృద్ధి ఉంటుందన్నారు. గ్రామస్థాయిలో నాయకత్వం బలోపేతం కావాలని శక్తివంతమైన తెలుగుదేశం పార్టీగా తీర్చిదిద్దాలని కార్యకర్తలందరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెల్లాల క్షేత్రంనకు పూర్వ వైభవం తెస్తాం : ఎమ్మెల్యే వరద

**అట్టహాసంగా దేవస్థానం చైర్మెన్ ప్రమాణ స్వీకారం**




**రాజుపాళెం, మే 28, ప్రభాతవార్త:**

వెల్లాల పుణ్యక్షేత్రంను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి పూర్వ వైభవం తెస్తామని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెల్లాల పుణ్య క్షేత్రంలో గల శ్రీ సంజీవరాయ స్వామి, శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ భీమలింగేశ్వరస్వామి దేవస్థానం నూతన పాలకమండలి చైర్మెన్ జి.ఎల్. నారాయణ రెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమం గురువారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి మాట్లాడుతూ నూతన పాలకమండలి చైర్మెన్ జి.ఎల్ నారాయణరెడ్డిని అభినందిస్తూ ఎంతో గొప్ప ప్రతిష్ట కలిగిన ఈ వెల్లాల పుణ్యక్షేత్రం అభివృద్ధికి సేవ భావంతో కృషి చేయాలని తెలిపారు. ఈ పురాతన క్షేత్రంలో గల ఆలయాలు నూతన నిర్మాణమునకు నిధులు మంజూరు చేయించామని, శ్రీ సంజీవరాయ స్వామి ఆలయ నిర్మాణం పూర్తి అయిందని త్వరలో ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందన్నారు. శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం కూడా త్వరలో నిర్మాణ పనులు మొదలవుతాయని ఇంకా గాలి గోపురాలు, ప్రాకారాలు నిర్మాణమునకు నిధులు మంజూరుకు కృషిచేసి పూర్తిస్థాయిలో కొత్త హంగులతో వెల్లాల క్షేత్రంనకు పూర్వవైభవం తెస్తామని హామీ ఇచ్చారు. చైర్మెన్ లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో చైర్మన్ పదవి బాధ్యతలను అప్పగించిన ఎమ్మెల్యే వరదరాజు రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పాలక మండలి సభ్యులుగా లక్ష్మీనరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రామారావు, అచ్చమ్మ, రామారావు, విజయలక్ష్మి, సావిత్రి, ఇమాంబి, కృష్ణవేణి, వెంకటసుబ్బమ్మలు మరియు ఎక్స్ అఫీషియో మెంబర్ గా అర్చకులు వీణ శేషాచార్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం దేవాదాయ శాఖ ఇన్స్ స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఈవో వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్ రామ్మోహన్ లు చేయించారు. ఈ కార్యక్రమమునకు టిడిపి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు మహేశ్వర్ రెడ్డి, చాపాడు కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరి చైర్మన్ రామచంద్రారెడ్డి, గోపల్లె సుబ్బిరెడ్డి, మాజీ ఆలయ చైర్మన్లు దుద్దేల చంద్రశేఖర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, వెంకటరామిరెడ్డి, ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, జయలక్ష్మి, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ, సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లింలు

**వేంపల్లె మే 28 ప్రభాతవార్త**

ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్రమైన పండుగ నైనా ఈదుల్అధా (బక్రీద్) త్యాగానికి ప్రతీకనని మోలానా అబుబకర్ పేర్కొన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని గురువారం వేంపల్లెలోని చింతలమడుగుపల్లి, ఉర్దూ ఘర్ షాదీ సమీపంలో ఉన్న ఈద్గా మైదానంలో, వైఎస్ మదీనాపురం సమీపంలోని రెండు చోట్ల ముస్లిం మైనార్టీ సోదరులు అందరూ సామూహిక ప్రార్థనలు చేపట్టారు. దీంతో ముస్లిం సోదరులు అందరూ చిన్న, పెద్ద అనే తేడా లేకుండా కొత్త బట్టలను ధరించి ర్యాలీగా వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న మక్కా మర్సస్ మసీదు వద్ద నుండి ఈద్గాకు చేరుకున్నారు. అనంతరం మర్సస్ మదరసా మోలానా అబుబకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రార్థనలకు ముందు ముస్లిం సోదరులను ఉద్దేశించి మోలానా మాట్లాడుతూ దేవుని పట్ల విశ్వాసాన్ని, భక్తిని చాటుకోవడమే ఈ పండుగ అసలు అంతర్యం అన్నారు. ఇస్లామిక్ నియమాల ప్రకారం జంతువులను ఖుర్బానీ (బలి) ఇస్తారని తెలిపారు. ఈ మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేదలకు, మరో భాగం బంధుమిత్రులకు, ఇంకో భాగం తమ కుటుంబ సభ్యులకు పంపిణీ చేయాలని కోరారు. ముస్లిం సోదరులు తమ జీవితకాలంలో ఒక్కసారైనా సౌదీ అరేబియాలోని మక్కా నగరానికి వెళ్లి హజ్ యాత్ర చేయాలని ఇస్లాం సూచిస్తున్నట్లు తెలిపారు. బక్రీద్ జరిగే మాసంలోనే ఈ పవిత్ర యాత్ర పరిపూర్ణమవుతుందని తెలిపారు. బక్రీద్ అనేది కేవలం జంతు బలి మాత్రమే కాదని మనిషిలోని అహంకారం, స్వార్థం, లోభం, ఈర్ష్యలను త్యజించి, దేవునిపై పరిపూర్ణ నమ్మకాన్ని ఉంచాలనే అంతర్గారం ఇందులో దాగి ఉందన్నారు. నమాజ్ అనంతరం అందరూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే బంధువులు, స్నేహితులను ఇళ్లకు వెళ్లి విందును ఆరగించారు.



# రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

**పరామర్శించిన డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి, పరిశీలకులు తుగ్గలి నాగేంద్ర**

**బద్వేల్ అర్బన్, మే 28 (ప్రభాతవార్త):**

బద్వేలు నియోజకవర్గం బి.కోడూరులో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి హాజరై తిరిగి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన పలువురు టీడీపీ కార్యకర్తలను ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి గురువారం పరామర్శించారు. ప్రమాదంలో పందిళ్లే గ్రామానికి చెందిన లింగనపల్లి ఓబుల్ రెడ్డి, మూలవారిపల్లెకు చెందిన మాలిరెడ్డి వెంకటనారాయణరెడ్డి, మేకవారిపల్లెకు చెందిన వీరబోయిన రాములు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి తక్షణమే స్పందించి బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా గాయపడిన కార్యకర్తలకు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ స్వయంగా దగ్గరుండి మెరుగైన చికిత్స అందించారు. అనంతరం డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు తుగ్గలి నాగేంద్ర గారితో కలిసి బాధితులకు అండగా నిలిచారు. ప్రమాదంలో గాయపడిన ముగ్గురు కార్యకర్తలకు తక్షణ ఖర్చుల నిమిత్తం రూ.10,000 చొప్పున మొత్తం రూ.30,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గాయపడిన కార్యకర్తలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడే నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని ఈ సందర్భంగా వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పులివెందులలో టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం

**పులివెందుల, మే 28 , ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'హైబ్రిడ్ మహానాడు' కార్యక్రమం పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సందర్భంగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని టీడీపీ కార్యాలయంలో క్లస్టర్ 3, 4, 5 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం కుటుంబ సభ్యులతో కలిసి వీక్షించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వేంపల్లి, లింగాల, వేముల, సింహాద్రిపురం, తొండూరు మండలాలు అలాగే పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో మొత్తం ఎనిమిది క్లస్టర్లను ఏర్పాటు చేసి మహానాడు కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి క్లస్టర్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయా క్లస్టర్లలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగిన మహానాడు కార్యక్రమాల్లో కార్యకర్తలు విశేషంగా పాల్గొనడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి అన్ని క్లస్టర్లను స్వయంగా సందర్శిస్తూ స్థానిక నాయకులు, కార్యకర్తలను ఉత్సాహపరిచారు. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై పార్టీ అధినాయకత్వం ఇచ్చిన సందేశాలను కార్యకర్తలు ఆసక్తిగా ఆలకించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ, రెండు రోజులపాటు మహానాడు కార్యక్రమాలను విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.





# మహిళా రిజర్వేషన్ 33 శాతం హర్షనీయం

**వేంపల్లి మే 28 ప్రభాతవార్త**



రాబోవు సార్వత్రిక ఎన్నికలు లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తామని మహానాడు లోవర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ప్రకటించడం హర్షనీయమని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు పీవీయెస్ వి ప్రసాదరావు సూగురు రఘునాథ రావులు ఒక ప్రకటన లో తెలిపారు. తెలుగుదేశం ప్రారంభం లోనే అన్న ఎన్టీఆర్ మహిళా విశ్వవిద్యాలయం ఆస్థిలో హక్కు కల్పించారని ఆ తర్వాత విద్యా ఉద్యోగరంగంలో చంద్రబాబు రిజర్వేషన్ కల్పించారని తెలుగుదేశం తోనే మహిళలకు అవకాశాలు వచ్చాయని అన్నారు. నేడు కేంద్రం లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందక పోయిన తెలుగుదేశం పార్టీ 33 శాతం కల్పించడం మహిళా సాధికారత పై చిత్త శుద్ధికి నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వం లో అభివృద్ధినోచుకోని అనేక వ్యవస్థ లు నేడు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వలనఅభివృద్ధి బాట లో ఉన్నాయని అన్నారు.. అర్చక పురోహిత వేదఘనపాటీ లకూ కూటమి ప్రభుత్వం హయాం లో కొద్ది వరకు మేలు జరిగింది అని మిగిలిన బ్రాహ్మణ లకు మేలు జరిగే ల చర్య లు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వర్చువల్ మహానాడు విజయవంతం అవడం తెలుగుదేశం పార్టీ బలానికి కార్యకర్తలఅంకిత భావానికి నిదర్శనం అని కొనియాడారు.

**జనగణ కార్యక్రమం రెండు రోజులలో ముగింపు**

# ప్రజలు సహకరించాలి : ఎమ్మార్వో



**ముద్దనూరు, మే 28 ప్రభాతవార్త :**

భారతదేశ జనాభా గణన 2026-27 కార్యక్రమంలో ప్రతి కుటుంబం తప్పనిసరిగా పాల్గొని సరైన వివరాలను అందించాలని ముద్దనూరు తాసిల్దార్ ఎండి అలీ ఖాన్ పత్రిక ప్రకటన ద్వారా ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనాభా గణన కార్యక్రమంలో అని గురువారం నాడు ముద్దనూరు పట్టణం లో ప్రతి ఇంటి వివరాలు నమోదు చేయడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ఇందుకు సంబంధించి మొదటి దశలో ఇంటి వివరాలు నమోదు ప్రక్రియ వచ్చే ఏడాది మే 30, 2026 తేదీ వరకు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సహకరించి గణన సిబ్బందికి సరైన సమాచారం అందించాలని, ఈ సమాచారం ఆధారంగా భవిష్యత్తులో అభివృద్ధి ప్రణాళికలు, విద్యా,ఆరోగ్య సేవలు, రోడ్లు, విద్యుత్ తదితర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఉపయోగపడుతుందని తెలిపారు. మండలంలోని ప్రజలు ఎలాంటి అపోహలు లేకుండా జనాభా గణనలో పాల్గొనాలని, వివరాలు నమోదు సమయంలో అవసరమైన పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1855 ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్ఐ రాజశేఖర్నాయుడు ఏఎస్ఓ నవతేజ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జగన్మోహన్ రాజు, పార్టీ నాయకులు

**రాజంపేట, మే 28 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు గురువారం రాజంపేటలో ఘనంగా జరిగాయి. జాతీయ రహదారిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు ర్యాలీగా చేరుకుని జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేసి గజమాలతో ఘన నివాళులర్పించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున చేరుకుని పూలమాలతో నివాళులర్పించారు. అదేవిధంగా వైబియన్ పల్లెలో కూడా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహానాడు సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో నవీన్ చంద్ర కళ్యాణ్ మండపంలో కూడా ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు, డాక్టర్ పారా సుబ్బానాయుడు, వేమన సతీష్, డాక్టర్ సుధాకర్, గన్నె సుబ్బనరసయ్య నాయుడు, టి లక్ష్మీనారాయణ, ఈడిమడకల కుమార్, మేడికొండ రవికుమార్, బాసినేని వెంకటేశ్వర్లు, టెక్స్మో మల్లికార్జున, అజయ్ కుమార్, సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వర్చువల్ మహానాడు వేడుకలు



**ప్రొద్దుటూరు మే 28 ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు 11వ క్లస్టర్ లో క్లస్టర్ ఇంచార్జ్ తలారి రమేష్ టిడిపి పార్లమెంటు కార్యదర్శి తలారి రమేష్ ఆధ్వర్యంలో గురువారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల కోసం స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే ప్రధానంగా పనిచేస్తూ ప్రజల మనసులలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఈ వేడుకలలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్ షేక్ నూరి డీలర్ కాచన శ్రీనివాస్ రెడ్డి మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళా నేతలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంజీవరాయ స్వామిని దర్శించుకున్న ప్రముఖులు

**రాజుపాళెం, మే 28, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో గల శ్రీ సంజీవరాయ స్వామి, శ్రీ చెన్నకేశవ స్వామిని గురువారం ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఆయన కుమారుడు టిడిపి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, తోట మహేశ్వర రెడ్డి, సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసరెడ్డి, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ బోర్డు మెంబర్ డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర బిజెపి మహిళా యువమోర్చా కోశాధికారి జయలక్ష్మి తదితరులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ సాంప్రదాయంతో వేద పండితులు ప్రత్యేక ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ నూతన చైర్మన్ లక్ష్మీనారాయణ రెడ్డి, సుబ్బిరెడ్డి, రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# హెయిర్ కటింగ్ సెలూన్స్ తస్మాత్ జాగ్రత్త!

**(హెయిర్ కటింగ్ తప్పిదం సేవా లోపమే - పరిహారం చెల్లించాల్సిందే)**

**(వినియోగదారులు ఫోరం విధించిన పరిహారం 2 కోట్లు నుండి 25 లక్షలుకు తగ్గిస్తూ సుప్రీం కోర్టు తీర్పు)**

**బద్వేలు లీగల్, మే 28 ప్రభాతవార్త:**

ఒ లగ్జరీ హోటల్ సెలూన్లో హెయిర్ కటింగ్లో తలెత్తిన సేవా లోపానికి గాను బాధితురాలికి జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ (ఎన్సిడిఆర్సి) ప్రకటించిన 2 కోట్లు రూపాయలు భారీ పరిహారాన్ని సుప్రీం కోర్టు ధర్మాసనం సేవా లోపానికి ఖచ్చితంగా పరిహారం చెల్లించాల్సిందేనంటూ ఒకవైపు సమర్థిస్తూనే మరోవైపు భారీగా విధించిన 2 కోట్లు రూపాయల భారీ పరిహారాన్ని 25 లక్షలు రూపాయలుకు తగ్గిస్తూ జస్టిస్ రాజేష్ బిందాల్, జస్టిస్ మన్మోహన్ లతో కూడిన ధర్మాసనం తీర్పునిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. " ఈ కేసులో సేవాలోపం స్పష్టంగా కనిపిస్తోందని వినియోగదారుల వివాదాలలో పరిహారం ప్రత్యక్ష సాక్ష్యాల ఆధారంగా ఉండాలి. బాధితులు అడిగారనో లేదా ఇష్టాయిష్టాల ప్రకారం పరిహారాన్ని నిర్ణయించడం ఎంత మాత్రము తగదు. అందులోనూ పరిహారం కోట్లలో వున్న వ్యాజ్యాల్లో సహేతుకమైన, విశ్వసనీయమైన ఆధారాలు చాలా ముఖ్యం" అని ధర్మాసనం పేర్కొంది. కేవలం బాధితురాలు సమర్పించిన ఫోటోల ఆధారంగానే జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ (ఎన్సిడిఆర్సి) భారీ పరిహారం నిర్ణయించడం సరికాదని తెలిపింది. ఆశ్నారాయ్ అనే మేనేజ్మెంటు ప్రొఫెషనల్ 2008 ఏప్రిల్ నెలలో ఢిల్లీ లోని ఐటిసి మౌర్యా హోటల్ సెలూన్లో హెయిర్ కటింగ్ చేయించుకున్నారు. తాను సూచించినదానికన్నా పొట్టిగా జుత్తును కత్తిరించడంతో తీవ్ర మానసిక వేదనకు గురయ్యానని, మోడలింగ్ అవకాశాలను కోల్పోయానని పేర్కొంటూ ఆమె జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ను ఆశ్రయించారు. బాధితురాలికి 2 కోట్లు రూపాయలు పరిహారంగా చెల్లించాలని జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఐటిసి మౌర్య హోటల్ సుప్రీం కోర్టును ఆశ్రయించగా హెయిర్ కటింగ్ తప్పిదము కూడా సేవా లోపమేనని పరిహారం తప్పక చెల్లించాల్సిందేనని జాతీయ వినియోగదారుల ఫోరంను సమర్థిస్తూనే సదరు ఫోరం విధించిన 2 కోట్లు రూపాయలు పరిహారంను 25 లక్షలు రూపాయలుకు తగ్గిస్తూ ఈ పరిహారం ఖచ్చితంగా చెల్లించాల్సిందేనంటూ జస్టిస్ రాజేష్ బిందాల్, జస్టిస్ మన్మోహన్ లతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం 2026 సంవత్సరం ఫిబ్రవరి నెల 6వ తేదీన ఈ తీర్పును వెలువరించింది. (శీర్షిక: ఐటిసి లిమిటెడ్ ఎదిరి ఆశ్నారాయ్ సివిల్ అప్పీల్ నెం. 3318/2023 అరైజింగ్ అవుట్ ఆఫ్ ఎస్ఎల్పి(సి)నెం.1619/2018).

# బద్వేల్లో మహానాడు విజయవంతం



మంచూరు సూర్యనారాయణ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు ప్రకటించారు. అగ్రనాయకత్వ మార్గదర్శకత్వం, స్థానిక నాయకుల సమన్వయంతోనే ఈ కార్యక్రమం ఇంతటి ఘనవిజయాన్ని సాధించిందని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహానాడు విజయంతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొందని అన్నారు. రాబోయే రోజుల్లో బద్వేల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పసుపు జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ గెలుపు కోసం శ్రమించేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని భరోసా ఇచ్చారు. తాము బద్వేల్ నియోజకవర్గంలో 12 క్లస్టర్లు పోయిన ప్రతిచోట విశేష సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు మహానాడు కార్యక్రమానికి రావడం తమకు ఎంతో సంతోషకరమన్నారు, రాబోవు రోజుల్లో కూడా ఇలాగే పార్టీ కార్యకర్తలు నాయకులు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు, కార్యక్రమ విశేషాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు (జర్నలిస్టులకు) ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ శ్రేణులు, నాయకులు, మీడియా ప్రతినిధుల ఉమ్మడి సహకారంతోనే ఈ రెండు రోజుల కార్యక్రమం దిగ్విజయంగా ముగిసిందని సూర్యనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పి,వి,ఎన్ ప్రసాద్, లకిడి విజయభాస్కర్, డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, కొంకుల రాంబాబు, రామకృష్ణ, రవి, రమణ, మాచుపల్లి కృష్ణారెడ్డి, లక్ష్మీదేవి, అరవ శ్రీనివాసులురెడ్డి పల్లె రమేష్ రెడ్డి, పంగా శ్రీకాంత్ రెడ్డి, మరియు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన

# మహానేత ఎన్టీఆర్



మహానాడు వేడుకలు పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపాయి. రాష్ట్ర వ్యాప్తంగా వర్చువల్ పద్ధతిలో మహానాడు నిర్వహించిన కార్యక్రమం రాష్ట్రం లోని 175 నియోజకవర్గాల్లో మహానాడుకు అత్యధికంగా హాజరైన నియోజకవర్గాల్లో మొదటి 10 స్థానాల్లో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి మొదటి రోజు 5వ స్థానం, రెండవ రోజు 8 దక్కింది. ఈ విషయమై టిడిపి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి ఇక్కడి స్థానిక నాయకత్వానికి ఈ గౌరవాన్ని అందించిన, మన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేకంగా చేతులు మోడ్చి హృదయపూర్వక నమస్కారాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఇది కేవలం మీ అందరి కృషి, శ్రమ వల్లనే సాధ్యమైంది. కాబట్టి, ఈశ్రమలో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# పెండ్లిమర్రిలో మహానాడు

**పెండ్లిమర్రి, మే 28, ప్రభాతవార్త:**

మండలంలోని నందిమండలం, పెండ్లిమర్రి క్లస్టర్ల ఆధ్వర్యంలో తెదేపా మహానాడు కార్యక్రమానికి గురువారం ముమ్మరంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు ప్రసంగం ఆనందంగా వింటూ జోష్ నింపిందన్నారు. నందమూరి తారకరామారావు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి ఆయన పేదల కోసం తెదేపాను స్థాపించి విజయ కేతనం ఎగురవేసిన తీరు తెన్నులను వివరించారు. ఆశయాలకు అనుగుణంగా తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబనాయుడు, నారా లోకేష్లు యువతకు ఆదర్శంగా ఉంటూ చేస్తున్న పాలనను కొనియాడారు. తెదేపా పాలనలో మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

